ACADEMIC YEAR

2024

Karnataka Board Model Paper

aglasem.com

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD
Malleshwaram, Bengaluru – 560 003

2023-24ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ
S.S.L.C. MODEL QUESTION PAPER – 2023-24

ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
Subject : First Language — TELUGU

ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು] ವಿಷಯ ಸಂಕೇತ : **04-L**

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100] **Subject Code : 04-L**

CCE-RF : ಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು / Regular Fresh

విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.
2. ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమైనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/ మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

CCE RF

I. కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : **6 × 1 = 6**

1. దక్షిణాశ — ఇది ఈ సంధియగును

(ఎ) సవర్ణదీర్ఘ సంధి

(బి) గుణ సంధి

(సి) వృద్ధి సంధి

(డి) యణాదేశ సంధి

2. పుణ్యకాలం — ఇది ఈ సమాసమగును

(ఎ) ద్వంద్వ సమాసం

(బి) ద్విగు సమాసం

(సి) కర్మధారయ సమాసం

(డి) తత్పురుష సమాసం

3. నిన్, నున్, లన్, కూర్చి గురించి — ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

(ఎ) ప్రథమా విభక్తి

(బి) ద్వితీయా విభక్తి

(సి) తృతీయా విభక్తి

(డి) చతుర్థీ విభక్తి

4. ఋషి, ముని, తపస్వి, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి

(ఎ) ఋషి

(బి) ముని

(సి) తపస్వి

(డి) చిలుక

5. నాబుడు — ఇది ఈ గణమగును

(ఎ) 'న' గణం

(బి) 'భ' గణం

(సి) 'మ' గణం

(డి) 'స' గణం

6. రవి క్రీడలు బాగా ఆడుతాడు — ఇందలి క్రియా పదము

(ఎ) రవి

(బి) క్రీడలు

(సి) బాగా

(డి) ఆడుతాడు

II. కింది వాటికి వద సంబంధాలను రాయండి : **4 × 1 = 4**

7. క, చ, ట, త, ప లు : పరుషములు :: గ, జ, డ, ద, బ లు : ..... .

8. కీర్తి : కీరుతి :: కుమారుడు : ..... .

9. సాధారణం × అసాధారణం :: ఆచారం × ..... .

10. అభిరుచి : ఇష్టం :: పరిసరాలు : ..... .

III. కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి : **7 × 1 = 7**

11. కర్ణుడు ఎందుకు గర్వపడ్డాడు ?

12. పాండవ పక్షపాతి ఎవరు ?

13. యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు ?

14. ఆంగ్లంలో సామెతను ఏమంటారు ?

15. జ్ఞానపీఠ బహుమతిని అనేక మార్లు పొందిన ప్రధాన ద్రావిడ భాషా సాహిత్యం ఏది ?

16. తల్లితండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవరు ?

17. పాండ్యునికి సాయంగా వెళ్ళిందెవరు ?

IV. కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి : 10 × 2 = 20

18. స్వయం ఉపాధిలోని దశలెన్ని ? అవి ఏవి ?

19. ఏవి ఉత్తరోత్తరం బలీయాలు ?

20. సామెతలను ఎన్ని విధాలుగా వర్గీకరింపవచ్చును ? అవి ఏవి ?

21. కంబార ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

22. 'అక్కడి నిర్వాహకులే కంట తడిపెట్టారట' ఎందుకు ?

23. పెద తండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?

24. గంగా తుంగలు ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?

25. కర్ణునికి ఏది ఇంద్రజాల మనిపించింది ?

26. మట్టి దివ్వె ఎందుకు నిలవదు ?

27. ఫల్గునుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు ?

V. కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి : 2 × 3 = 6

28. గోన బుద్ధారెడ్డి

29. శ్రీదేవులపల్లి రామానుజరావు

VI. కింది వచన పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ వచన పాదమో తెలుపుము : 1 × 3 = 3

30. పొమ్మన జూచు, జూచిమది పుట్టిన ప్రేమము పేర్మి బాష్పముల్

VII. కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి : **1 × 3 = 3**

31. రుక్మిణి ముఖము చంద్రబింబంవలె అందంగా ఉంది.

VIII. కింది సామెతలలో ఒకదానిని వివరించండి : **1 × 3 = 3**

32. కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?

లేదా

చల్లకోసము వచ్చి ముంతదాచగనేల.

IX. కింది వానికి సందర్భములను వివరించండి : **6 × 3 = 18**

33. నరులు లేనినాడు ధరిణి లేదు.

34. మాటలాడ పని కలిగి వచ్చితిని.

35. ఎటుల వన్నియదెచ్చెదొనాకు పుత్రికా!

36. "ధన మూల మిదం జగత్."

37. అత్తమీద కోపం దుత్తమీద జూపినట్లు.

38. ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.

X. కింది పద్యానికి సారాంశాన్ని రాయండి : **1 × 4 = 4**

39. ప్రొద్దు కంటెను ముందె నిద్దురలేచి

క్షేత్రలక్ష్మిని భక్తి సేవించువేళ

పొంగారు నీరక్తి పువ్వు పువ్వునను

నిండారు నీశక్తి పండు పండునను!

XI. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : **1 × 4 = 4**

40. భూషలుగావు .....

.....

.....

..... నశియించునన్నియున్.

లేదా

తనకున్‌గాని ధనంబదేల ? .....

.....

.....

..... గిరిశా! యీశాన సోమేశ్వరా!

XII. కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా వది వాక్యములలో జవాబులు రాయండి : **2 × 4 = 8**

41. ఆవు తన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?

లేదా

'వాత్సల్యం' పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

42. కల్పనా చావ్లా బాల్యం మరియు విద్యాభ్యాసం గురించి రాయండి.

లేదా

కల్పనా వివాహ జీవితాన్ని గురించి తెలపండి.

XIII. కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి :

1 × 4 = 4 (2 × 2 = 4)

43. 1908 ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చాడు. అతని సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయపడినారు. పిడుగులు కురిసినట్లు వడగండ్లవానలా చేసిన బిపిన్ చంద్రపాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తనజీవితాన్ని దేశసేవకు అంకితం చేయసాగాడు.

జాతీయ భావాలను ప్రచారంచేయటానికి, మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29 న దినపత్రికను ప్రారంభించారు. శ్రీ ఖాసా సుబ్బరావు, శ్రీకోటరాజు పున్నయ్య జి.పి. కృష్ణానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు స్వరాజ్యలో పనిచేశారు. తమిళులు స్థాపించిన 'హిందూ' పత్రిక 'స్వరాజ్య'ను తొక్కివేసేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు.

ప్రశ్నలు:

అ) బిపిన్ చంద్రపాల్ గంభీరోపన్యాసం గురించి రాయండి.

ఆ) ప్రకాశంగారు ఎప్పుడు, ఎక్కడ ఏ దినపత్రికను ప్రారంభించారు ?

XIV. కింది వానిలో ఒకదానికి లేఖ రాయండి : **1 × 5 = 5**

44. మీ పాఠశాలలో జరుపుకున్న బాలల దినోత్సవం గురించి వివరిస్తూ నీ మిత్రునికి ఒక లేఖ రాయండి.

లేదా

మీ పాఠశాల ప్రధానోపాధ్యాయులగారికి మీ బదలీ పత్రం మరియు అంకపట్టిక కోరుతూ ఒక లేఖ వ్రాయుము.

XV. కింది వానిలో ఒకదానికి 15 వాక్యాలకు మించకుండా వ్యాసమును రాయండి : 1 × 5 = 5

45. విద్యార్థులు – క్రమశిక్షణ

లేదా

కంప్యూటర్ విద్య.

DO NOT WRITE ANYTHING HERE